www.netifocusnews.com

నేటి ఫోకస్ న్యూస్

అసు నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

తెలంగాణ జిల్లాలు

సోమవారం 4, ఆగస్టు 2025 పేజీలు: 04

కమ్మని కబురు..

కడుపు నిండా భోజనం

- కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు సహపంక్తి భోజనాలు
- ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ లబ్ధిదారులకు చీర సారె అందజేతలు
- నియోజకవర్గ ప్రజలకు చేరువలో ఎమ్మెల్యే మేఘారెడ్డి

వనపర్తి ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్/ జి.శ్రీనివాస యాదవ్ జగత్‌పల్లి):

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పలు సంక్షేమ పథకాల ఫలాలను లబ్ధిదారులకు అందజేసే సంధర్భంగా వారికి కమ్మని కబురు అందించడంతో పాటు కడుపునిండా భోజనం పెడుతుండడంలో ఎమ్మెల్యే మేఘారెడ్డి రాష్ట్రంలోనే ఓ గుర్తింపు తెచ్చుకున్నారు.

నియోజవర్గంలోని మిగతా 2లో..

చెర్లపాలెం మా హృదయానికి హత్తుకున్న గ్రామం

- ఇక్కడే ఇల్లు నిర్మించుకోవడం గర్వకారణం
- పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి

తొర్రూరు, (ఫోకస్ న్యూస్ ప్రతినిధి/ఓరుగంటి సైదులు)-ఆగస్టు 03:

"చెర్లపాలెం మా కుటుంబానికి అత్యంత ఆత్మీయమైన గ్రామం. ఇక్కడ ఇల్లు నిర్మించుకోవాలన్న మా కోరిక ఈరోజు భూమి పూజతో నెరవేరిందని. ఇది కేవలం గృహ నిర్మాణం కాదని, మా గ్రామంపై ఉన్న ప్రేమకు ప్రతీక. గ్రామాభివృద్ధికి ఎల్లప్పుడూ అంకితభావంతో నిలుస్తామని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. మండలంలోని చెర్లపాలెం గ్రామంలో ఎమ్మెల్యే రెడ్డి రాజారామ్మోహన్ రెడ్డి దంపతులు టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రాజేందర్ రెడ్డి, డాక్టర్ రాజేందర్ రెడ్డి దంపతులతో కలిసి తమ స్వగ్రామంలో ఆదివారం నూతన గృహ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. పంచాంగ శుద్ధితో ఘనంగా భూమికి పూజవేద పండితుల

మిగతా 2లో..

నాయినిపల్లి జాతరలో హుండీ లెక్కింపుకు దిక్కెవరు?

- దేవాదాయ శాఖ అధికారుల పర్యవేక్షణ ఏమైనట్లు?
- లక్షల్లో ఆదాయం.. అభివృద్ధిలో శూన్యం
- హుండీ లెక్కింపులో నిఘానేత్రలు ఎక్కడ

➤ వివరాలు 02లో..

చెర్లపాలెం మా హృదయానికి హత్తుకున్న గ్రామం

(మొదటిపేజీ తరువాయి..)

మంత్రోచ్చారణల నడుమ సంప్రదాయబద్ధంగా భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. గ్రామస్తులు భారీగా హాజరై నేతల కుటుంబానికి శుభాకాంక్షలు తెలిపారు. మహిళా సంఘాల ప్రతినిధులు, యువజన నాయకులు, గ్రామ పెద్దలు నేతలకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. "ప్రజలతో మమేకమవుతూ వారి సమస్యల పరిష్కారానికి నిబద్ధంగా పనిచేస్తాం. ఇల్లు పూర్తయిన అనంతరం గ్రామ అభివృద్ధిని మరింత వేగవంతం చేస్తామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మండల అధ్యక్షులు, యువజన నేతలు, మహిళా నేతలు, కార్యకర్తలు, గ్రామస్తులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

కమ్మని కబురు.. కడుపునిండా భోజనం

(మొదటిపేజీ తరువాయి..)

వివిధ గ్రామాల లబ్ధిదారులకు కమ్మని కబురు అందించి ఆయా పథకాల చెక్కులను తన క్యాంపు కార్యాలయం ప్రాంగణంలో అందిస్తుంటారు. ఈ నేపథ్యంలో వివిధ గ్రామాల నుంచి వచ్చే లబ్ధిదారులు ఆకలితో ఆలమటించకుండ ఉండేందుకు వచ్చిన లబ్ధిదారులకు వారు దరఖాస్తు చేసుకున్న షాదీముబారక్, కల్యాణలక్ష్మీ, సీఎం సహాయ నిధి చెక్కులు అందజేసి వారితో పాటు వారికి సహాయకులుగా వచ్చిన వారికి కూడా కమ్మని భోజనం వడ్డించి వారితో మమేకమై ముచ్చట్లు పెడుతూ వారి సాధక బాధకాలు వింటూ వారిలో ఒకడిగా కలిసి సహపంక్తి భోజనాలు చేస్తూ కమ్మని కబురు కవర్‌ను వారి చేతికి అందిస్తున్నారు. తన రాజకీయ జీవితంలో ప్రస్తుతం ప్రజలకు సేవ చేయడమే కసిగా తన రాజకీయ ప్రస్థానాన్ని కొనసాగిస్తున్నారు. రాష్ట్రంలోనే కాకుండా దేశవ్యాప్తంగా కూడా ఎమ్మెల్యేలు ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం అరుదు కావచ్చు. ఎమ్మెల్యే మేఘారెడ్డి పంథా యువ నాయకత్వానికి స్ఫూర్తిగా నిలుస్తున్నారు. ప్రజల సమస్యలకు తనవంతుగా పరిష్కారం అందిస్తున్నారు. షాదీ ముబారక్, కల్యాణలక్ష్మీ, సీఎం రిలీఫ్ ఫండ్ తదితర పథకాలను ప్రజలకు చేరువ చేయడంలో ఆయనకు ఆయనే సాటి. ఈ పథకాలు ప్రజలకు వర్తింపజేయడంలో రాష్ట్రంలోనే అగ్రస్థానంలో వనపర్తిని నిలపడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు. పేదప్రజలకు ప్రభుత్వ పథకాలు అందడంలో అత్యంత అమితాసక్తిని ఎమ్మెల్యే మేఘారెడ్డి కనబరుస్తున్నారు. షాదీముబారక్, కల్యాణలక్ష్మీ, సీఎం రిలీఫ్ ఫండ్ వంటి వాటితో పాటు ఇంది రమ్మ ఇళ్లను వర్తింపజేయడంలో చురుకుగా వ్యవహరిస్తూ ఇంటిని నిర్మించుకొని గృహప్రవేశం చేసే లబ్ధిదారులకు చీరసారెతో వెళ్లి వారికి నేనున్నానని భరోసా కల్పిస్తున్నారు. సీఎం సహాయనిధి, ఆయా పథకాల కింద వందలాది మందికి కోట్లాది రూపాయాలను అందించి ఆర్థిక పరిపుష్టిని కల్పించారు. ఈ పథకాల అమలులో రాష్ట్రంలోనే వనపర్తిని అగ్రస్థానంలో నిలపాలని ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది.

నాయినిపల్లి జాతరలో హుండీ లెక్కింపుకు దిక్కెవరు?

● దేవాదాయ శాఖ అధికారుల పర్యవేక్షణ ఏమైనట్లు? ● లక్షల్లో ఆదాయం..

అభివృద్ధిలో శూన్యం ● హుండీ లెక్కింపులో నిఘానేత్రలు ఎక్కడ

ఉమ్మడి మహబూబ్‌నగర్ ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్-చారకొండ వెంకటేష్)-ఆగస్టు 3:

నాగర్ కర్నూల్ జిల్లా పెద్దకొత్తపల్లి మండలం పరిధిలోని నాయిని నాయన పల్లి మైసమ్మ జాతర ప్రతి ఆదివారం కన్నుల పండుగగా జరుగుతుంది. ఇదే అదునుగా చేసుకున్న సంబంధిత దేవాదాయశాఖ అధికారులు పర్యవేక్షణ లోపం ఉండడం పట్ల ప్రతి ఆదివారం వచ్చే ఉండి లెక్కింపుకు తూట్లు పొడుస్తూ దర్శనమిస్తుంది. ఈ జాతరకు నాగర్ కర్నూల్, మహబూబ్‌నగర్, వనపర్తి, నారాయణపేట జిల్లాల నుండి వేల సంఖ్యలో తరలివచ్చి తమ మొక్కులను చెల్లించుకుని వెళ్తుంటారు. ఆలయానికి లక్షల్లో ఆదాయం ఉన్నప్పటికీ... అభివృద్ధి విషయంలో ఆమడ దూరంలో ఉంటుందని భక్తుల నుంచి సర్వత్ర విమర్శలు అధికంగానే ఉన్నాయని భక్తులు, ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రతివారం ఉండి లెక్కింపు సంబంధిత అధికారుల పర్యవేక్షణతో పాటు గ్రామ పెద్దలు ఉండవలసి ఉంది. ఆలయ ప్రాంగణంలో నిఘా నేత్రాల మధ్య హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని చేపట్టాలి. అందుకు భిన్నంగా నిఘా నేత్రాలు లేకుండా తమ ఇష్టానుసారంగా ఉండి లెక్కింపు కార్యక్రమాలు ఆలయ సిబ్బందితో మాత్రమే లెక్కింపు చేపడుతున్నారని ఆరోపణలు తీవ్రస్థాయిలో వెల్లువెత్తుతున్నాయి. ఆదివారం సాయంత్రం హుండీ లెక్కింపు నామమాత్రంగా చేపట్టడం జరిగింది. రూ. 73,500 వచ్చాయని ఆలయ కమిటీ చైర్మన్, ఈవో తెలిపారు.

లయన్స్ టీచర్స్ క్లబ్ ఆధ్వర్యంలో చింతల సురేష్ ఆర్థిక సహకారంతో పలు సేవాకార్యక్రమాలు

నేటి ఫోకస్ న్యూస్ (తొర్రూర్, పాలకుర్తి) ఆగస్ట్ 3:

టీచర్స్ క్లబ్ ఆధ్వర్యంలో క్లబ్ మాజీ ప్రెసిడెంట్ చింతల సురేష్ గారి పుట్టినరోజు సందర్భంగా పలు సేవా కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. ఈ సేవా కార్యక్రమంలో భాగంగా మొదటగా తొర్రూరులోని పాటి మీద శివాలయంలో టీచర్స్ క్లబ్ సభ్యుల ఆధ్వర్యంలో పంచామృత అభిషేకం గావించి పాటిమీద దేవాలయం అర్చకునికి పూజా సామాగ్రి పంపిణీ మరియు వస్త్రదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అవసరార్థులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సేవ కార్యక్రమంలో భాగంగా మాటేడు లోని గ్రామపంచాయతీ సిబ్బందినీ శాలువాతో సన్మానించి బ్రెడ్, పండ్లు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు ఎద్దు వెంకన్న గారు మాట్లాడుతూ టీచర్స్ క్లబ్ సేవ మార్గం, సేవ లక్ష్యంతో పనిచేస్తుందని, ఈరోజు చింతల సురేష్ గారి జన్మదిన సందర్భంగా అవసరార్థులను గుర్తించి పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని, మాటేడు లోని గ్రామపంచాయతీ సిబ్బందికి వారి శ్రమను గుర్తించి శాలువాతో సన్మానించి బ్రెడ్ ,పండ్లు పంపిణీ చేయడం జరిగిందనీ అన్నారు. ఈరోజు జన్మదినం జరుపుకుంటున్న చింతల సురేష్ గారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జన్మదిన సేవ కార్యక్రమాల్లో భాగంగా అవసరార్థులకు చేయూతను అందించడం జరుగుతుందని, ప్రతి ఒక్కరు కూడా సేవ మార్గాన్ని అనుసరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రధాన కార్యదర్శి ఇల్లందుల శ్రీనివాస్, కోశాధికారి తోట రమేష్, క్లబ్ డైరెక్టర్ చింతారామయ్య పాల్గొన్నారు .

చదరంగం మెదడుకు పదును పెడుతుంది

-జిల్లా ఎస్పీ రావుల గిరిధర్

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

చదరంగం అనే క్రీడ మెదడుకు పదును పెడుతుందని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. వనపర్తి జిల్లా అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా స్థాయి జూనియర్ బాల బాలికలకు ఓపెన్ చెస్ చాంపియన్షిప్ పోటీలను నాలుగు రోజులుగా నిర్వహిస్తున్నారు. ఈ క్రీడలలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు ఆదివారం జిల్లా ఎస్పీ ముఖ్య అతిథిగా హాజరై బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని, వికాసాన్ని కలిగిస్తాయని చదరంగం లాంటి ఆట ఆలోచన శక్తిని పెంచడమే గాక మెదడుకు పదును పెడుతుందన్నారు. అనాదిగా భారతీయుల క్రీడల్లో చెస్ కు ప్రత్యేకమైన స్థానం ఉందని ఆ వారసత్వపు నైపుణ్యం ఇప్పటికీ మనలో కొనసాగుతోందని అన్నారు. చదరంగంపై పిల్లలకు చిన్నప్పటి నుంచే ఆసక్తి పెరిగేలా తల్లిదండ్రులు చొరవ చూపాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ లోక్నాథ్ రెడ్డి, నిర్వాహకులు యాదగిరి, టిపి కృష్ణయ్య, గణేష్ కుమార్, నరసింహ, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

జన వికాస ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

తొర్రూరు ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు ఆగస్టు 03

మండలంలోని చింతలపల్లి గ్రామంలో జన వికాస ఆధ్వర్యంలో లక్ష్మీ నరసింహ హాస్పిటల్ హన్మకొండ సహకారంతో ఆదివారం ఉచిత ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కో ఆర్డినేటర్ జె.శైలజ మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, మహిళలకు చాలా రకాల అనారోగ్య సమస్యలు, క్యాన్సర్లు వస్తున్నాయని జాగ్రత్త పడాలన్నారు. గ్రామస్తులు వైద్య సేవలను వినియోగించుకోవాలని కోరారు. సీజన్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. సుమారు 130 మందికి పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ వైద్యులు డాక్టర్ వీరాంజలి,మాజీ సర్పంచ్ కాటం మల్లారెడ్డి, బాలవికాస ప్రతినిధి కవిత, శోభ, హాస్పిటల్ సిబ్బంది సుభాష్, కృష్ణవేణి, ప్రవంతి తదితరులు పాల్గొన్నారు.

పోలీసులు ముమ్మరంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు

ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) చారకొండ వెంకటేష్ ఆగస్టు 3:

లింగాల మండల పరిధిలోని అంబటిపల్లి గ్రామ సమీపంలో పోలీసులు ముమ్మరంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టారు. ప్రధాన రహదారి వెంట వెళు న్న ద్విచక్ర, ఫోర్ వీలర్స్, డీసీఎం వాహనాలను ఆపి వాహనాలకు లైసెన్సు, సంబంధిత పత్రాలను పరిశీలించి, వాహనాల డ్రైవర్ దగ్గర డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ మాట్లాడుతూ ప్రతి ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ ధరించి బండి కి సంబంధించిన పత్రాలను పెట్టుకోవాలని సూచించడం జరిగింది. వాహనాలు నడుపుతూ మద్యం సేవించి ఉన్నట్లయితే వారిపై కేసు నమోదు చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా హెచ్చరించారు. వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు సురక్షితంగా తమ గమ్యానికి చేరుకోవాలని డ్రైవర్లకు సూచించడం జరిగింది. చట్టాన్ని అతిక్రమించి రోడ్లపైకి వస్తే ఇంతటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో లింగాల పోలీసులు పాల్గొన్నారు.

సోమశిల జ్యోతిర్లింగాల్లో ప్రత్యేక పూజలు

-జలాభి,పాలాభి, బిల్వాభిషేకాలు చేసిన ఉప ముఖ్యమంత్రి భట్టి, ఎమ్మెల్యే మేఘారెడ్డి

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

కొల్లాపూర్ నియోజకవర్గంలోని సోమశిల జ్యోతిర్లింగాల్లో ఆదివారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డిలు జలాభి, పాలాభి, బిల్వాభిషేకాలు చేశారు. శనివారం కొల్లాపూర్ ప్రాంతంలో వివిధ అభివృద్ధి పనులకు భట్టి విక్రమార్కతో పాటు పర్యాటక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యేలు మేఘారెడ్డి, వంశీకృష్ణ, రాజేష్ రెడ్డిలు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. అనంతరం సోమశిల పర్యాటక ప్రాంగణంలో శనివారం రాత్రి భట్టి విక్రమార్క, వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డిలు అక్కడే బస చేసి కృష్ణమ్మ అందాలను తిలకించారు. ఆదివారం ఉదయం సోమశిలలో ఎంతో ప్రసిద్ధి చెందిన పురాతన జ్యోతిర్లింగాలను సందర్శించి శైవ క్షేత్రాల్లో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం సోమశిల కూడలిలో ప్రజలతో కలిసి చాయ్ తాగుతూ వారి బాగోగులు అడిగి తెలుసుకున్నారు. ఆ తర్వాత వారి స్వస్థలాలకు వెళ్తూ సోమశిల పర్యటన తమకు ఎంతో సంతృప్తినిచ్చిందని ఆనందం వ్యక్తం చేశారు.

గొల్ల కురుమల ఐక్యతే ప్రగతికి మార్గం

-బొల్లం అశోక్

తొర్రూరు ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు ఆగస్టు 04

గొల్ల కురుమలు సంఘటితమై రాజకీయ, ఆర్థిక రంగాలలో తమ స్థానం ఏర్పరచుకోవాల్సిన అవసరం ఎంతైన అవసరమని గొర్రెలు మేకల పెంపకదారుల సంఘం జిల్లా కార్యదర్శి బొల్లం అశోక్ అన్నారు. మండలంలోని వెలికట్ట గ్రామంలో జిఎంపిఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమం ఆదివారం చేపట్టారు.

ఈ కార్యక్రమాన్ని గ్రామ పెద్ద గొల్ల పోసాని రాములు, సొసైటీ అధ్యక్షులు నక్క కొమురెల్లి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న బొల్లం అశోక్ మాట్లాడుతూ, "ప్రభుత్వం ప్రస్తుతం గొర్రెలకు బ్లూ టంగ్ వ్యాక్సిన్‌ను (నీలి నాలుక వ్యాధి నివారణ) ఉచితంగా అందిస్తోంది. ప్రతి గొర్ల కాపరి తక్షణమే పశువైద్య అధికారులతో సంప్రదించి ఈ వ్యాక్సిన్ వేయించుకోవాలి" అని సూచించారు.

గొల్ల కురుమ యువత సంఘటితమై రాజకీయంగా ఎదగాలని, తమ హక్కుల సాధన కోసం అవసరమైతే ఉద్యమాలకు కూడా ముందుండాలని పిలుపునిచ్చారు. "గొర్రెలు మేకల పెంపకదారుల సంఘం గతంలో ఎన్నో ఉద్యమాలతో గొర్ల కాపర్లకు హక్కులు సాధించిందని, ఈ పోరాటం నిరంతరం కొనసాగుతుందని తెలిపారు.

ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు కొమ్మనబోయిన యాకయ్య, జిల్లా నాయకులు పోసాని సంతోష్ యాదవ్, ఎద్దు మల్లేష్ యాదవ్, గ్రామ యువకులు, గొర్ల కాపర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఔట్ సోర్స్ ఉద్యోగుల పెండింగ్ జీతాలు వెంటనే చెల్లించాలి

-జిల్లా అధ్యక్ష కార్యదర్శులు భరత్, గుంటి వినోద్

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

పెండింగ్ లో ఉన్న జీతాలను వెంటనే విడుదల చేయాలని వనపర్తి జిల్లా ఔట్సోర్సింగ్ ఉద్యోగుల జిల్లా అధ్యక్షులు భరత్, ప్రధాన కార్యదర్శి గుంటి వినోద్ సాగర్ లు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల మైదానానికి చేరుకొని సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ తమ డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని, ఏజెన్సీ విధానాన్ని రద్దు చేసి కార్పొరేషన్ వ్యవస్థను తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఇంకా పలు శాఖల్లో రెన్యువల్ చేయని ఉద్యోగులను వెంటనే రెన్యువల్ చేస్తూ జీవోలు జారీ చేయాలన్నారు. చాలీచాలని జీతాలతో జీవితాన్ని గడుపుతున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు సకాలంలో జీతాలు అందజేసి ప్రభుత్వం వారిని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అవుట్సోర్సింగ్ జేఏసీ జిల్లా అధ్యక్షులు భరత్, జిల్లా ప్రధాన కార్యదర్శి గుంటి వినోద్, జిల్లా ఉపాధ్యక్షులు రఘు, మహేందర్, శ్రీహరి, ధర్మ , నరసింహ, లక్ష్మి, అలివేలు తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ ఉద్యోగికి పదవీ విరమణ శుభాకాంక్షలు

-రాజనగరం రాజేష్

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

మహబూబ్నగర్ రీజియన్ లోని వివిధ డిపోలలో ఉత్తమ మెకానిక్ గా చేయవలసింది పదవి విరమణ పొందిన ప్రభాకర్ రెడ్డికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు ఎమ్మార్పీఎస్ నాయకులు రాజనగరం రాజేష్ తెలిపారు. ఆర్టీసీలో చాలా ఏళ్లుగా పనిచేసి ఉత్తమ అవార్డుకు ఎంపికై ఆర్టీసీ ఎండి సజ్జనార్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారని గుర్తు చేశారు. ప్రభాకర్ రెడ్డి తోటి ఉద్యోగులతో పాటు చిన్ననాటి మిత్రులు శ్రేయోభిలాషులకు చాలా గౌరవంగా మెలుగుతారని కొనియాడారు. ఉద్యోగ విరమణ తర్వాత ఆయన శేష జీవితం ఆరోగ్యవంతంగా సాగాలని కోరారు.



పెన్షన్ల హామీ అమలు చేయాలి

నాచారం, నేటి ఫోకస్ న్యూస్ ఆగస్టు 3:

నాచారం డా. అంబేద్కర్ భవన్‌లో ఎమ్మార్పీఎస్, విఎచ్‌పిఎస్ ఆధ్వర్యంలో పెన్షన్ దారుల సమావేశం జరిగింది. జిల్లాఇంచార్జ్ తిప్పరపు లక్ష్మణ్ మాదిగ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలను మరిచి వికలాంగులకు రూ.6000, చేయూత పెన్షన్ దారులకు రూ.4000 ఇవ్వడం లేదని విమర్శించారు.ఆగస్టు 13న హైదరాబాద్‌లో వికలాంగుల మహాగర్జన సభ నిర్వహించనున్నట్టు తెలిపారు. మంద కృష్ణ మాదిగ ముఖ్య అతిథిగా హాజరవుతారని చెప్పారు.నాయకులు కేశపాగా రాంచందర్, పంగ ప్రణయ్, కోరిపాక అంజి, బూడిద గణేష్ గౌడ్, నాగరాణి, రమేష్, జర్నలిస్ట్ సంతోష్ పాల్గొన్నారు.

స్నేహ బంధం ఎంతో గొప్పది

తొర్రూరు ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు ఆగస్టు 03

సమాజంలో స్నేహబంధం ఎంతో గొప్పదని ఎంప్లాయిస్ వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షుడు అప్పిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. ఆదివారం ఎంప్లాయిస్ వాలీబాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని స్థానిక హై స్కూల్లో ఫ్రెండ్షిప్ డే వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.అనంతరం ఫ్రెండ్షిప్ టూర్ ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్నేహబంధం మాటలలో చెప్పలేని మధురానుభూతిని కలిగించే అనుబంధం అని, జీవితంలో కష్టసుఖాలలో వెన్నంటి ఉండేవాడు స్నేహితుడు మాత్రమేనని అన్నారు.

రాబోయే రోజుల్లో మరిన్ని టర్నమెంట్ లు నిర్వహిస్తామని అందరి సహకారం ఇలాగే ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి కొమ్మనబోయిన వెంకన్న, కోశాధికారి బాద యాకసాయి, ఉపాధ్యక్షులు మేరుగు రమేష్ ,పేరం ప్రవీణ్, సంయుక్త కార్యదర్శి ఊడుగుల మధుకర్, సలహాదారులు ఎండి రంజాన్,వెంకన్న, క్రీడాకారులు లింగరాజు,సురేష్,కరుణాకర్ రెడ్డి,నవీన్,రాములు,రాపోలు విజయ్,రవీందర్,యు.వెంకటేశ్వర్లు,కోట విజయ్,సుమన్,మురళి తదితరులు పాల్గొన్నారు.